RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

31 జూలై 2023

సోమవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :146

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మరోసారి సెంటిమెంట్ పాలిటిక్స్..

# విపక్షాలకు చెక్ పెట్టేలా కేసీఆర్ వ్యూహం!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో మరోసారి సెంటిమెంట్ పాలిటిక్స్ షురూ అయ్యాయి. ఎప్పటిలానే ఈ సారి కూడా తెలంగాణ సెంటిమెంట్‌ను ఓన్ చేసుకునేందుకు బీఆర్ఎస్ సరికొత్త వ్యూహంతో పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా అధికార పార్టీ ఎత్తుకున్న విమర్శలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారాయి. బీఆర్ఎస్ పై కాంగ్రెస్, బీజేపీలు స్పీడ్

వివరాలు 2లో..



# 16 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

## మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వరద సహాయక చర్యల్లో పోలీసుల సేవలు అభినందనీయమని, వరదల్లో 16 మందిని కోల్పోవడం బాధాకరమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె ములుగులో మీడియాతో మాట్లాడుతూ దయ్యాలవాగు, జంపన్న వాగు విషాదాన్ని మిగిల్చాయని, ముత్యందార పర్యాటక కేంద్రం వద్ద పోలీసులు అప్రమత్తంతో పర్యాటకులను సురక్షితంగా రక్షించగలిగారని అన్నారు. 5,400 వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. 10 రోజులకు సరిపడా నిత్యవసర సామాగ్రి అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. దెబ్బతిన్న జాతీయ రహదారుల మరమ్మతులు పూర్తి చేశామని, భారత దేశంలోనే రికార్డు స్థాయిలో ములుగులో వర్షపాతం నమోదయిందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. 805 చెరువులు అలుగు పోశాయని, 75 చెరువుల కట్టలు తెగాయని, వరదల్లో 16 మంది గల్లంతు కాగా...13 మంది మృతదేహాలు లభ్యమయ్యాయని, ఇంకా ముగ్గురి ఆచూకీ దొరకలేదని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు....

## ఉక్రెయిన్ దాడులు చేస్తుంటే కాల్పుల విరమణ ఎలా సాధ్యం

- శాంతి చర్చలపై పుతిన్ కీలక వ్యాఖ్యలు!
- శాంతి చర్చల ఆలోచనను తాను తిరస్కరించడం లేదన్న పుతిన్
- ఇందుకు రెండు దేశాల మధ్య ఏకాభిప్రాయం అవసరమని వ్యాఖ్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉక్రెయిన్ విషయంలో శాంతి చర్చలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చల ఆలోచనను తాను తిరస్కరించడం లేదని చెప్పారు. అయితే ఈ ప్రక్రియ జరపాలంటే ఇరు దేశాల మధ్య ఏకాభిప్రాయం

వివరాలు 2లో..

# కొత్తగూడెం నా అడ్డా

## ఇక్కడి నుండే పోటీ చేస్తా!

- సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఉంటే ఎమ్మెల్యే అవుతా
- ముషీరాబాద్ నుంచి పోటీ వార్తల్లో నిజం లేదు
- తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు మరో సారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను కొత్తగూడెం నియోజకవర్గం నుంచే పోటీ చేయబోతున్నట్టు చెప్పారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఉంటే ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవా చేస్తాన న్నారు. ముషీరాబాద్ నుండి పోటీ చేయబోతున్నట్లు వస్తున్న వార్తలలో నిజం లేదన్నారు. ఆదివారం కొత్తగూడెం నియోజక వర్గంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఆయన ఈ సందర్భం గా మాట్లాడుతూ పంచ్ డైలాగ్ లు పేల్చారు. ఎప్పుడు వచ్చామన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా అన్నదే ముఖ్యం అన్నారు.

కొత్తగూడెం నా అడ్డ.. అని ఇక్కడే పుట్టాను ఇక్కడే చస్తాన న్నారు. కేసీఆర్ ఆశీర్వాదం ఉంటే ఎమ్మెల్యేగా గెలిచి ఇక్కడి ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఆగస్టు 5 నుండి కొత్తగూడెంలో ప్రతి గడపకూ వెళ్తానని స్పష్టం చేశారు. కొంత కాలంగా గడాల పొలిటికల్ ఎంట్రీపై రకరకాల ఊహాగానాలు వ్యక్తం అవుతున్నా యి. ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమైన గడాల ఇప్పటికే కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. ఈ క్రమంలో కొత్తగూడెం సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా విషయంలో హైకోర్టు తీర్పుతో గడాల పొలిటికల్ ఎంట్రీపై సస్పెన్స్ నెలకొందనే వార్తలు వచ్చా యి. దాంతో కొత్తగూడెం నుండి ముషీరాబాద్ కు షిఫ్ట్ కాబోతున్నా రనే ప్రచారం జరిగింది. తాజాగా ఈ ప్రచారంపై డీహెచ్ స్పందించారు. ముషీరాబాద్ బరిలో ఉంటాననే వార్తల్లో నిజం లేదన్నారు. తాను కొత్తగూడెం బరిలోనే ఉంటానని స్పష్టం చేశారు. దీంతో కొత్తగూడెం బీఆర్ఎస్ లో రాజకీయం మరింత రక్తిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## భారీ వర్షాలకు పంటన ష్టపోయిన రైతులను ఆదుకోవాలె



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :తెలంగాణ లో భారీ వర్షాలకు వందల ఎకరాల్లో పంటలు నష్టపోయాయని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయ పేరు తో కమీషన్లు తీసుకోవడం

వివరాలు 2లో..

## పాక్ లో భారీ పేలుడు.. 39 మంది మృతి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పాకిస్తాన్ లో ఘోర ప్రమాదం జరిగింది . ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో ఓ పొలిటికల్ పార్టీ మీటింగ్ లో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుడులో 39 మంది మరణించగా.. 60 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఐదు అంబులెన్సుల్లో గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలిస్తున్నాయి. రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి.

వివరాలు 2లో..



హైకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం

## రైతులను ఆదుకోవట్లే

- కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు
- 2020 నుంచి రైతులకు ఫసల్ బీమా అందడం లేదు
- రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు..కేంద్ర ప్రభుత్వాన్ని ఇవ్వనివ్వదు
- వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి
- మృతుల కుటుంబాలకు ఇచ్చే రూ.4లక్షల్లో.. 3 లక్షలు కేంద్రానివే

వివరాలు 2లో..

## చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన రూట్ మ్యాప్ ఖరారు



- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జల ప్రాజెక్టుల సందర్శనకు చంద్రబాబు నిర్ణయం
- తొలి విడతలో రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన
- ఆగస్టు 1 నుంచి 4 వరకు రాయలసీమలో వివిధ ప్రాజెక్టుల పరిశీలన
- పులివెందులతో రోడ్ షో, సభ
- కియా కార్ల పరిశ్రమను కూడా సందర్శించనున్న చంద్రబాబు

వివరాలు 2లో..

# ఎన్నికల కోసమే దళిత బంధు..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆ ర్ పై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల కోసమే దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారని ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. ఖజానాలో పైసల్ లేవని, దళితు బంధు కోసం రాష్ట్ర ప్రభుత్వం సందిగ్ధంలో పడిందని అన్నారు. జులై లో స్టార్ట్ చేస్తాం అని చెప్పి ఇప్పటి వరకు మెదలు పెట్టలేదని, కేవలం ఎన్నికల స్టంట్ కోసం

వివరాలు 2లో..

## తెలుగు ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడిగా

# దిల్ రాజు విజయం

- టీఎఫ్ సీసీ ఎన్నికల పోలింగ్
- ముగిసిన ఓట్ల లెక్కింపు
- 31 ఓట్లతో నెగ్గిన దిల్ రాజు
- అధ్యక్ష ఎన్నికల్లో సి.కల్యాణ్ ఓటమి
- ఫిల్మ్ చాంబర్ కార్యదర్శిగా దామోదర ప్రసాద్ ఎన్నిక



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్ సీసీ) నూతన అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఎన్నికయ్యారు. ఓట్ల లెక్కింపు ముగిసిన అనంతరం ఫలితాలు వెల్లడించారు. ఇవాళ జరిగిన పోలింగ్ లో దిల్ రాజు తన ప్రత్యర్థి, సీనియర్ నిర్మాత సి.కల్యాణ్ పై విజయం సాధించారు. దిల్ రాజు 31 ఓట్లతో గెలుపొందారు. టీఎఫ్ సీసీలో కీలక పోస్టులను దిల్ రాజు ప్యానెల్ కైవసం చేసుకుంది. ఫిల్మ్ చాంబర్ ఉపాధ్యక్షుడిగా ముత్యాల రామరాజు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా దామోదర ప్రసాద్ విజయం సాధించారు. టీఎఫ్ సీసీ కోశాధికారిగా ప్రసన్నకుమార్ ఎన్నికయ్యారు. మొత్తం ఓట్లు 48... మ్యాజిక్ ఫిగర్ 25 కాగా, దిల్ రాజు కు 31 ఓట్లు లభించాయి. తన విజయంపై దిల్ రాజు స్పందించారు. నన్ను గెలిపించిన నిర్మాతలందరికీ కృతజ్ఞతలు... రేపటి నుంచే యాక్షన్ లో దిగుతాం అని వెల్లడించారు.

## పవన్ అంగట్లో సరుకులాంటివాడు...

# ఎవరైనా కొనుక్కోవచ్చు



- రాజకీయ విమర్శలు చేసిన అంబటి రాంబాబు
- ప్యాకేజి స్టార్ అంటూ పవన్ పై వ్యాఖ్యలు
- లోకేశ్ టీడీపీకి పట్టిన శని అంటూ విమర్శలు
- సత్తెనపల్లిలో తన విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ధీమా

వివరాలు 2లో..

# హైకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవట్లే

**హైదరాబాద్** :రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఎస్ డీఆర్ఎఫ్ నిధులు రూ. 900 కోట్లు ఉన్నాయన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఆ నిధులతో వరద బాధితులకు సహాయం చేయాలన్నారు. ఎస్ డీఆర్ఎఫ్ కింద మృతులకు రూ. 4లక్షలు ఇవ్వొచ్చన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కిషన్ రెడ్డి వరద బాధితులను, రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. 2020 నుంచి రైతులకు ఫసల్ బీమా అందడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు..కేంద్ర ప్రభుత్వాన్ని ఇవ్వనివ్వదని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని సూచించారు. వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరదల విషయం తెలియగానే కేంద్రమంత్రి అమిత్ షాతో మాట్లాడానని చెప్పారు కిషన్ రెడ్డి. ఆయన వెంటనే రెండు

ఆర్మీ హెలికాప్టర్లను, 10 NDRF బృందాలను పంపించారని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో కాల్వలు కబ్జాలు కావడం, పూడిక తీత పనులు చేయకపోవడం వల్లే వరదలు ముంచెత్తాయని ఆరోపించారు. వరంగల్ నగరంలో ప్రతీయేటా వరదలు వస్తున్నాయని.. రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు.

పంటపొలాలు వరదలో కొట్టుకుపోయాయని బాధితులు వాపోయారు. కేంద్ర ప్రభుత్వం కూడా అన్ని విధాల ఆదుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. జాతీయ విపత్తు క్రింద 800 నుంచి 900 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. వాటితో బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. మృతులకు 4 లక్షల ఇచ్చే ఎక్సిగ్రేషియా లో 75 శాతం 3 లక్షలు కేంద్రం ఇచ్చినవే అని తెలిపారు. దానికి అదనంగా రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలని కోరారు.

కేంద్ర బృందాలు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేస్తాయని అన్నారు. క్లిష్టపరిస్థితిలో బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. బీజేపి బృందాలు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించిందన్నారు. దీంతో పలు జిల్లాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని వివరించారు. పంటలు, జంతుజాలం దెబ్బతిన్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయన్నారు. మూడు రోజుల పాటు బీజేపీ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటాయని కిషన్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలోని వరదల గురించి కేంద్ర హెూంమంత్రి అమిత షాకు శనివారం వివరించినట్లు ఆయన తెలిపారు.

# మరోసారి సెంటిమెంట్ పాలిటిక్స్.. విపక్షాలకు చెక్ పెట్టేలా కేసీఆర్ వ్యూహం!

- మొదటి పేజి తరువాయి

పెంచుతున్న వేళ ఎన్నికల కోసం అధికార పార్టీ ప్రయోగిస్తున్న కొత్త స్ట్రాటజీ చర్చకు దారి తీస్తోంది. ఏకంగా రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలపై గులాబీ పార్టీ నేతలు గురిపెడుతుండటంతో వచ్చే ఎన్నికల్లో ఇదే స్ట్రాటజీ తో గులాబీ పార్టీ ముందుకు వెళ్లనుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. రెండు పార్టీల ముఖ్య నేతల వెనుక ఉన్నది పక్కా సమైక్యవాదులే అని అధికార పార్టీ చేస్తున్న విమర్శలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారుతున్నాయి. దీంతో తెలంగాణ సెంటిమెంట్ విషయంలో గతం ఎంత అనుకూలంగా ఉన్నా తాజా సెంటిమెంట్ పాలిటిక్స్ బీఆర్ఎస్‌కు భవిష్యత్‌లో ఏ మేరకు కలిసి రానున్నాయి అనేది ఉత్కంఠగా మారింది.

**అడ్వాంటేజ్ తీసుకునే ప్రయత్నం:**

ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలు నువ్వా నేనా అన్నట్లుగా సాగుతున్నాయి. అధికారం తిరిగి కైవసం చేసుకునేందుకు బీఆర్ఎస్ స్కెచ్ వేస్తుంటే ఎలాగైనా అధికార పీఠాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్, బీజేపీలు గట్టి ప్రయత్నం చేస్తున్నాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చిన కేసీఆర్ పై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. పార్టీ పేరు మార్పుతో కేసీఆర్ కు, గులాబీ పార్టీకి ఇక తెలంగాణతో రుణం తీరిపోయిందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో తెలంగాణ సెంటిమెంట్ కోసం ఆత్రుతగా ఉన్న బీఆర్ఎస్ మరోసారి రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిల రూపంలో సెటిమెంట్ రగిలించే ఛాన్స్ దొరికినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఏర్పాటును అడ్డుకున్న చంద్రబాబు, కిరణ్ కుమార్ లను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు గురువులుగా పెట్టుకున్నారని కారు పార్టీ నేతలు సెటైర్లు వేస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చంద్రబాబుకు ఇంకా శిష్యుడే అని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ఇంకా మార్గదర్శకుడు మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డినే అని హరీశ్ రావు విమర్శిస్తున్నారు. ఈ రెండు పార్టీల్లో ఎవరు గెలిచిన తెలంగాణ తిరిగి సమైక్యవాదుల చేతుల్లోకే వెళ్తుందని.. ఇలాంటి పరిస్థితి మనకు అవసరమా అంటూ అధికార పార్టీ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రగిలించే ప్రయత్నం చేస్తోంది. ఒకే దెబ్బకు ఇటు కాంగ్రెస్, అటు బీజేపీలకు చెక్ పెట్టాలంటే ఈ సెంట్ వ్యూహమే సరైన అస్త్రం అని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్‌కు కౌంటర్:**

బీఆర్ఎస్ ఎత్తుగడ ఇలా ఉంటే ప్రతిపక్షాలు సైతం అధికార పార్టీకి గట్టిగానే కౌంటర్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. 2018 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని బూచిగా చూపిన కేసీఆర్ మరోసారి అదే ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని ప్రతిపక్షాలు రివర్స్ కౌంటర్ ఇస్తున్నాయి. నిజానికి సమైక్య వాదులంతా కేసీఆర్ పక్కనే ఉన్నారని తెలంగాణను వ్యతిరేకించిన వారిని, తెలంగాణ ఉద్యమకారులపై కర్రలు ఝళిపించిన వారికి ఉన్నతమైన పదవులతో పాటు కేబినెట్ లో చోటు కల్పించిన ఘనత కేసీఆర్ దే అంటూ ఎదురుదాడి చేస్తున్నాయి. పచ్చి సమైక్య వాదులనంతా మీ పక్కన పెట్టుకుని ఆ నింద కాంగ్రెస్, బీజేపీలపై వేయాలని చూస్తోందని గులాబీ పార్టీపై విమర్శలు గురి పెడుతున్నాయి అపోజిషన్ పార్టీలు. అసలే బీఆర్ఎస్ పేరుతో జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని చూస్తున్న కేసీఆర్‌కు సమైక్యవాదులంటూ కొత్త సెంటిమెంట్ స్ట్రాటజీ ఎలాంటి ఫలితం ఇస్తుందో చూడాలి మరి.

# జలపాతాల పరిసరాల్లో ఆదిమానవుని ఆవాసాలు.. పర్యాటక ప్రాంతాలుగా తీర్చి దిద్దేందుకు ప్రత్యేక డీపీఆర్

**హైదరాబాద్** :ఆకాశం అంచులను తాకుతున్నట్లు భ్రమింపచేసే గిరిశిఖరాలనుంచి జాలువారుతున్న జలపాతాల ప్రకృతి అందాలకు పర్యాటకులు మంత్రముగ్ధులవుతున్నారు. ప్రకృతి అందాలను చూసే మనసుండాలే కానీ ప్రతికణం ఓ అద్భుత చిత్రంలా కాన్వాసుపై ఒదిగి పోతోంది. తెలంగాణలోని జలపాతాలు సౌందర్యరూపాలుగా ప్రకృతి వర్ణలుగా పరవశిస్తున్నాయి. రాష్ట్రంలోని అనేక జలపాతాల పరిసర ప్రాంతాల్లో పురాతన కట్టడాలు, అధ్యాత్మిక మందిరాలు ఉండటంతో రాష్ట్ర పర్యాటక శాఖ తెలంగాణ జలపాతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చి దిద్దేందుకు పక్కాప్రణాళిక రూపొందిస్తోంది. కుంతల జలపాతాల పరిసరాల్లో కాకతీయులకాలం నాటి శివాలయం, సొరంగ మార్గాలు, ప్రాచీన శిథిల కట్టడాలుండటంతో పర్యాటకుల తాకిడి పెరుగుతోంది.



అలాగే ఇటీవల చత్తీగడ్, తెలంగాణ సరిహద్దుల్లోని దండకారణ్యంలో వెలుగుచూసున ముత్యాల ధారా జలపాతం దేశంలోని జలపాతాల్లో అత్యంత ఎత్తుజలపాతంగా నమోదు కావడంతో ఈ జలపాతాల పరిసరాల్లో ఆధిమానవులు జీవంచిన ఆధారాలుండటంతో చరిత్ర కారులు పరిశోధనలు చేస్తున్నారు. ఇకరాష్ట్రంలోని జలపాతాలవివరాల్లోకి వెళ్లితే ప్రకృతి అందాలు కనులముందు కదలాడుతుంటాయి. ఆదిలాబాద్ జిల్లాలోని కుంతల జలపాతం 200 అడుగుల ఎత్తులోంచి జాలువారుతుంది. సహ్యాది పర్వత శ్రేణుల మధ్యలో ఉన్న ఈ జలపాతం కడెం నదీ జలాలతో అలరాలుతోంది. ములుగు నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న బొగత జలపాతం పరిసరాల్లో కాకతీయుల కాలం నాటి శిథిల కట్టడాలుండటంతో చరిత్ర పరిశోధకులను, పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

భీముని పాదం జలపాతం మహబూబాబాద్ జిల్లోని దట్టమైన అడవిలో ఉంది. ఇక్కడ యాదవరాజుల ఆనవాళ్లు అగుపిస్తాయి. నల్లమల అడవుల్లోని మల్లెల తీర్థం జలపాతం సుప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం గాను, పర్యాటకప్రాంతంగాను బహుళ ప్రచారంలో ఉంది. ఈ ప్రాంతానికి చేరుకునేందుకు సుమారు రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. తెలంగాణలోని లోతైన జలపాతాల్లో పోచ్చర జలపాతం ప్రసిద్ధి చెందింది. ఈ జలపాతం జాలువారే ప్రాంతంలో సుమారు 800 మీటర్ల లోతు ఉండటంతో పరిసరాలకు పర్యాటకులను ప్రభుత్వం అనుమతించడంలేదు. ఈ నేపథ్యంలో జలాపాతాల అందాలను ద్విగుణీకృతం చేసేందుకు పర్యాటక శాఖ డీపీఆర్ ను రూపొందించి కేంద్రానికి సమర్పించినా ఇప్పటి వరకు ఫలితాలు రాలేదు.

దేవాలయాల పరిసరాల్లోంచి జాలువారే సప్తకుండ్ జలపాతం గోదావరి ఉపనది పెంగంగా నదిపై ఉండటంతో తెలంగాణ, మహారాష్ట్ర పర్యాటకుల తాకిడి అధికంగా ఉంది. ఆదిలాబాద్ లో మరో అద్భుతం కనకాయి జలపాతం బంద్రేవ్ జలపాతం, చీకటి గుండం జలపాతం సంగమంతో జాలువారే ఈ జలపాతం ప్రాంతం ట్రెక్కింగ్ కు అనుకూలంగా ఉండటంతో రాష్ట్ర క్రీడా శాఖ ఈ జలపాతం పరిసరాల అభివృద్ధి పై దృష్టి సారించింది. ఈ జలపాతం 100 అడుగుల వెడల్పుతో 30 అడుగుల ఎత్తు తో కడెం ప్రవాహానికి అనుసంధానంగా ఉంది. ఈ ప్రాంతం దట్టమైన వృక్ష సంపదతో పాటు ప్రాచీన మానవుని పదునైన రాతి నిర్మాణాలతో అగుపిస్తోంది. దండకారణ్యంలో సాహస ప్రయాణం చేస్తే కానీ ఈ జలపాతం దరికి చేరుకునే అవకాశాలున్నాయి.

మహబూబ్ నగర్ లోని గుండాల జలపాతం, పెద్దపల్లిలోని గౌరి గుండం జలపాతం, నిజామాబాద్ లోని సిర్నాపల్లి జలపాతం, కరీంనగర్ లోని రాయికల్ జలపాతం, రామగుండం మండలంలోని రామనుని గుండం జలపాతం, భూపాలపల్లిలోని గాధల జలపాతం, నేరడి గొండలోని కార్డికల్ జలపాతం, రంగారెడ్డి జిల్లాలోని బోడకొండ జలపాతం, జహీరా బాద్ లోని జాడి జలపాతం ఆసిఫాబాద్ జిల్లాలోని సముతుల జలపాతం, మిట్టె జలపాతం, మదార జలపాతం, బాబేఘురు జలపాతం, పెద్దగుండం జలపాతం,ముక్తి గుండం జలపాతం, రథం దిబ్బెజలపాతాలు తెలంగాణ ప్రకృతి అందాలకు నగిషీలు దిద్దుతున్నాయి.

అయితే ఈ జలపాతాలను పర్యాటకులు సందర్శించేందుకు పర్యాటక శాఖ రోడ్లు, హెూటళ్లు, బస, వసతులు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోంది. ఛత్తీస్ గడ్, భూపాలపల్లి సరిహద్దుల్లోని దండకారణ్యంలో ఉన్న రహస్య జలపాతాన్ని ఇటీవల బిహిర్గతం అయింది. ఈ జలపాతాన్ని ముత్యాలధార, వీరభద్రం, గద్దెలసరి జలపాతంగా వ్యవహరిస్తారు, కొండల మధ్యనుంచి 750 అడుగుల ఎత్తులోంచి జాలువారే ఈ జలపాత ప్రాంతం కొద్ది కాలం క్రితం నిషిద్ధ ప్రాంతంగా ఉండేది. ఇక్కడ పీపుల్స్ వార్ క్యాంపులతో పాటుగా పోలీసు క్యాంపులు కూడా ఉండేవని తెలుస్తోంది. ఈ పరిసరాల్లో చరిత్ర ప్రాధాన్యత అంశాలు అనేకం ఉన్నాయి.

## పాక్ లో భారీ పేలుడు.. 39 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనుండగా ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని ఖార్ పట్టణంలో సమావేశాన్ని నిర్వహిస్తున్న జమియాత్ ఉలేమా-ఎ-ఇస్లాం (ఎఫ్) పార్టీ లక్ష్యంగా పేలుడు జరిగిందని ఖైబర్ పఖ్తునా?్వ ప్రావిన్స్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అక్తర్ హయత్ తెలిపారు. పార్టీ నుండి ఒక సీనియర్ నాయకుడు వేడుకలో ప్రసంగించాల్సి ఉండగా.. ద

అతను రాకముందే బాంబు పేలుడు జరిగిందని చెప్పారు. దాడికి పాల్పడిందెవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై పాక్ ప్రభుత్వం విచారం వ్యక్తం చేసింది.

## భారీ వర్షాలకు పంటన ష్టపోయిన రైతులను ఆదుకోవాలె

- మొదటి పేజి తరువాయి

కారణంగానే ఇంత స్థాయిలో పంట నష్టం వాటిల్లిందని ఆరోపించారు. చెక్ డ్యామ్ కట్టడం వల్లే తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలో వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పరిశీలించారు. జిల్లా నాయకులు, నియోజకవర్గ నేత మల్లికార్జున్ రెడ్డితో కలిసి పంటల పొలాలను పరిశీలించారు. సీఎం కేసీఆర్ దత్తత గ్రామంలోనూ రైతులు పంట నష్టపోయినా కనీసం వారిని పట్టించుకున్న నాథుడే లేడన్నారు డీకే అరుణ. రైతులకు ఎన్ని లక్షలు ఇచ్చినా పంట నష్టాన్ని భర్తీ చేయలేమని చెప్పారు. రాష్ట్ర రైతులను పట్టించుకోని ముఖ్యమంత్రి దేశంలోని రైతుల కండ్లు తుడుస్తారా..? అని రైతులు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాసిరకంగా నిర్మించిన చెక్ డ్యామ్ ల పై వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. రైతులకు నష్టపరిహారంతో పాటు పంటలకు ఉపయోగపడేలా భూములను చదును చేసి ఇవ్వాలన్నారు. చెక్ డ్యామ్ లు నిర్మించి.. నీళ్లు తీసుకొచ్చామని ఫొటోలకు ఫోజులు ఇవ్వాలని చూశారే తప్ప నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించలేదని ఆరోపించారు.

## ఎన్నికల కోసమే దళిత బంధు..

- మొదటి పేజి తరువాయి

దళిత బంధు తెర మీదికి తీసుకొచ్చారని అన్నారు. ఎన్నికలు, ఓట్ల కోసం దళితులతో రాజికీయాలా అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు.

## ఉక్రెయిన్ దాడులు చేస్తుంటే కాల్పుల విరమణ ఎలా సాధ్యం

- మొదటి పేజి తరువాయి

అవసరమని అన్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఆఫ్రికా నేతలతో సమావేశం తర్వాత ఆయన మాట్లాడారు. ఆఫ్రికా, చైనా చేపడుతున్న కార్యక్రమాలు శాంతిని నెలకొల్పడానికి ఓ ప్రాతిపదికగా ఉపయోగపడతాయని అన్నారు. కాల్పుల విరమణ అంశంపై పుతిన్ స్పందిస్తూ... "ఉక్రెయిన్ ఆర్మీ దూకుడుగా ఉంది. వాళ్లు దాడులు చేస్తున్నారు. పెద్ద ఎత్తున వ్యూహాత్మక ఆపరేషన్‌ను చేపడుతున్నారు. మేం దాడికి గురయ్యాం. అలాంటప్పుడు కాల్పుల విరమణను అమలు చేయడం సాధ్యం కాదు" అని చెప్పారు. శాంతి చర్చలు జరిపే అంశంపై మాట్లాడుతూ... "మేం తిరస్కరించడం లేదు. ఈ ప్రక్రియ ప్రారంభించాలంటే... ఏకాభిప్రాయం అవసరం" అని చెప్పుకొచ్చారు.

## పవన్ అంగట్లో సరుకులాంటివాడు... ఎవరైనా కొనుక్కోవచ్చు

ఏపీ జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు జనసేనానిపై రాజకీయ విమర్శనాస్త్రాలు సంధించారు. పవన్ కల్యాణ్ అంగట్లో సరుకులాంటివాడని, ఆ ప్యాకేజి స్టార్ ను ఎవరైనా కొనుక్కోవచ్చని ఎద్దేవా చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో తన విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అంబటి రాంబాబు ధీమా వ్యక్తం చేశారు.

బీసీలకు పెద్దపీట వేస్తున్న సీఎం జగన్... తాను మంచి చేస్తేనే ఓటు వేయాలంటున్నారని, అలాంటి వ్యక్తి జగన్ తప్ప మరొకరు లేరని స్పష్టం చేశారు. ఇక, నారా లోకేశ్ తెలుగుదేశం పార్టీకి పట్టిన శని, టీడీపీ వాళ్లు ఈ విషయం గుర్తిస్తే మంచిదని పేర్కొన్నారు.

## చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన రూట్ మ్యాప్ ఖరారు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జల ప్రాజెక్టులను పరిశీలించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన రూట్ మ్యాప్ ఖరారైంది. ఆగస్టు 1న నందికొట్కూరులో రోడ్ షో, బహిరంగ సభ నిర్వహించనున్నారు. ముచ్చుమర్రి ప్రాజెక్టు, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ను సందర్శించనున్నారు. ఆగస్టు 2న కొండాపురం ప్రాజెక్టును సందర్శించనున్నారు. అదే రోజున పులివెందులలో చంద్రబాబు రోడ్ షో, పూల అంగళ్ల సర్కిల్ లో సభ నిర్వహించనున్నారు. ఆగస్టు 3న పేరూరు ఎత్తిపోతల ప్రాజెక్టును పరిశీలించనున్నారు. అదే రోజున గొల్లపల్లి రిజర్వాయర్ ను కూడా సందర్శించనున్నారు. అనంతరం కియా కార్ల పరిశ్రమను సందర్శించనున్నారు. ఆగస్టు 4న పలమనేరు బ్రాంచ్ కెనాల్ ను పరిశీలిస్తారు. అదే రోజున పూతలపట్టులో చంద్రబాబు రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొంటారు. చంద్రబాబు ప్రాజెక్టుల పరిశీలనలో మొదటి రోజు కర్నూలు, రెండో రోజు కడప, మూడో రోజు అనంతపురం, నాలుగో రోజు చిత్తూరు జిల్లాలలో పర్యటన సాగనుంది. అనంతరం ఎటువంటి విరామం లేకుండా మిగిలిన జిల్లాలలోని సాగునీటి ప్రాజెక్టుల వద్దకు వెళ్లనున్నారు.

## తనయుడి మరణంతో తీవ్ర విషాదంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే... పరామర్శించిన కవిత

బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో బాధపడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, గుండెపోటుకు గురై ప్రాణాలు విడిచారు. దాంతో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. విష్ణువర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ లో విద్యార్థి నేతగా ఎదిగారు. చేతికి అందివచ్చిన కుమారుడు ఈ లోకాన్ని వీడడంతో మహిపాల్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో, తమ పార్టీ సహచరుడ్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. పుత్రశోకంతో కుమిలిపోతున్న మహిపాల్ రెడ్డిని ఆమె ఓదార్చారు. విష్ణువర్ధన్ రెడ్డి ఆకస్మిక మరణం బాధాకరమని, తండ్రి మహిపాల్ రెడ్డికి రాజకీయ వారసుడిగా ఎదుగుతున్న తరుణంలో ఇలా జరగడం అత్యంత దురదృష్టకరమని కవిత పేర్కొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి మరణవార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న సర్పంచ్




**శుభ తెలంగాణ :**సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న చౌదరిగూడ సర్పంచ్. గ్రామ పరిధిలో మక్తా గ్రామానికి చెందిన చింతపంటి సహదేవ్ గత 6 నెలల క్రింద అనారోగ్యం తో చికిత్సా పొందిన పత్రాలను సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు పెట్టడం తో అతనికి 32,500 రూపాయల చెక్కును సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, బైరు విఘ్నేష్ గౌడ్ పాల్గొన్నారు.

# పాలకుర్తి గడ్డ బహుజనుల అడ్డ

- గెలుపే లక్ష్యంగా బీఎస్పీ ఎజెండా
- బీఎస్పీ 2023 ఎన్నికల ప్రత్యేక ఇంచార్జీ వేముల క్రిష్ణ
- దొరలను తరిమికొట్టి బహుజన రాజ్య స్థాపనే బీఎస్పీ లక్ష్యం
- జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం



**శుభ తెలంగాణ :**పోరాటల గడ్డ పాలకుర్తి నియోజకవర్గంలో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బహుజనులకు రాజ్యాధికారం కల్పించి బహుజనుల అడ్డా మార్చడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని బీఎస్పీ 2023 ఎన్నికల 5 నియోజకవర్గాల ప్రత్యేక ఇంచార్జీ ,రాష్ట్ర కమిటీ సభ్యులు వేముల క్రిష్ణ అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ 2023 ఎన్నికల ప్రత్యేక ఇంచార్జీ వేముల క్రిష్ణ, జనగాం జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం పాల్గొన్ని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వేముల క్రిష్ణ మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచి ప్రజాధరణ లభిస్తుందని, రాబోయే రోజులలో బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించడమే ధ్యేయంగా స్థానిక నాయకులు ప్రయత్నం చేయడం సంతోషకరమైన విషయమన్నారు. గెలుపే లక్ష్యంగా బెహెంజీ మాయావతి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికారం సాధించడం ఖాయమని, అందులో భాగంగా జాగో బహుజన నియోజకవర్గంలో పాలకుర్తిని ఎంపిక చేసి ఇక్కడ పార్టీ బలోపేతం గురించి ముఖ్య నాయకులకు వివరించడం జరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అనూహ్యంగా పాలకుర్తిలో బహుజన్ సమాజ్ పార్టీ గెలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగరడం ఖాయమన్నారు. బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలతో , భారత రాజ్యాంగమే మేనిఫెస్టోగా బహుజన్ సమాజ్ పార్టీ బహుజనులకు రాజ్యాధికారం కల్పించడానికి ముందుకు వచ్చిందని, తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బహుజనులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాధికారం సాధించుకునే గొప్ప అవకాశం వచ్చిందని, కావున బీఎస్పీ నాయకులు మరింత బీఎస్పీ బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్దయ్య, ఉపాధ్యక్షులు ప్రేమ్ సింగ్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జీలు సోమారపు ఉపేందర్, రాపాక శ్రీశైలం, నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్, పడమటింటి భాస్కర్, చిలుమల కృష్ణ,ఏడవెల్లి రామ్,రాంపాక కిరణ్, చింత గణేష్, చిలుమల రంజిత్, చేరిపెల్లి కుమార్,యాసారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం






**శుభ తెలంగాణ :**యడ్లపాడు మండలం, ఉప్పరపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త విప్పర్ల నరేష్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించి కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, బోయపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు షేక్ రాజ్అహ్మద్, వంకాయలపాడు అధ్యక్షులు షేక్ బుడే, తెదేపా నాయకులు షేక్ నాగుర్ వలి , విప్పర్ల యోబు, పల్లపు శ్రీను, పౌలురాజు, పల్లపు కోటేశ్వరరావు, పెద్దఅంకమ్మరావు, మల్లెలగోపి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మణిపూర్ సమస్యకు పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం రద్దు, రాష్ట్ర పతి పాలనే శరణ్యం




- దేశ ప్రజలకు శత్రువు గా మారిన బిజెపి పాలన
- వామపక్ష,కమ్యూనిస్టు ల వైఫల్యమే దేశంలో మతోన్మాదం పెరుగుతుంది
- మార్క్సిజం, లెనినిజం ను విడనాడుతు బూర్జువా కార్పోరేట్ ఆర్థిక విదానాల అవలంబించే పార్టీల తో సిపిఐ, సిపిఎం అంట కాగడం మానుకోవాలి
- యంసిపిఐయు కేంద్ర కమిటీ సమావేశం లో
- యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్

**శుభ తెలంగాణ :** మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యూనైటెడ్)
%వీజూ×(ఖ%) కేంద్ర కమిటీ సమావేశాలు జూలై 28,29,30, తేదీలలో జరుగుతున్న సందర్భంగా ఈ రోజు జూలై 30 వ తేదీన ఓంకార్ భవన్ హైదరాబాదు లో పార్టీ పోలిట్బ్యూరో సభ్యుడు బీహార్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ చంద్ర మోహన్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి రానున్న 5 రాష్ట్రాల ఎన్నికల్లో ను సాధారణ ఎన్నికల్లో రాజకీయ పబ్బం గడుపు కోవడానికి మతం ప్రాంతం ఆధారంగా దేశాన్ని విభజించు పాలించు సూత్రం తో ఆర్ యస్ యస్ మనువాద ఎజెండా ను శరవేగంగా అమలు చేసే క్రమంలో భాగంగా మణిపూర్ మంటలను ఎగ దోస్తున్నదని ఈ విధానం దేశ సార్వభౌమత్వం ను ప్రపంచ ముందు అభాసుపాలు చేస్తున్నదని ఈ విధానం వలన దేశం లో ఆదివాసీ అణగారిన వర్గాలకు భయాందోళనలు కలిగిస్తోంది అని తద్వారా దేశం తన కాషాయ రాజ్యం ఏ జెండా ను బలవంతంగా రుద్దడం సరి కాదని మణిపూర్ రాష్ట్రం లో ఆదివాసీ ప్రజలపై జరుగుతున్న వరుస దాడులు,మహిళ పై అత్యాచారం హత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి, మణిపూర్ రాష్ట్రం లో ప్రభుత్వం ను రద్దు చేసి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని, హోంమంత్రి రాజినామా చేయాలని కేంద్ర కమిటీ నిర్ణయం చేసినట్లు కామ్రేడ్ అశోక్ ఓంకార్ తెలిపారు.
బిజెపి ని రానున్న ఎన్నికల్లో ఓడించాలని, దానితో పాటు కార్పోరేట్ ఆర్థిక విధానాన్ని అవలంబించే బూర్జువా భూస్వామ్య పార్టీలను ఓడించాలని యంసిపిఐ(యు) నిర్ణయం అని అన్నారు.
దేశం లో నెలకొన్న రాజకీయ విధానాలు ఆలంబన చేసుకొని మార్క్సిజం, లెనినిజం పునాది గా శాస్త్రీయ సిద్ధాంతాన్ని అవలంబించే సిపిఐ, సిపిఎం, కొన్ని యంయల్, వామపక్ష పార్టీలు తమ విధానాలను విస్మరించిన కారణంగా బూర్జువా భూస్వామ్య పార్టీలతో ఫ్రంట్ లు కట్టడం, రాజకీయ పొత్తులు పెట్టుకొని కమ్యూనిస్టు పునాదులను దోపిడీ పాలక వర్గాల పరం చేస్తున్నారు అని దేశంలో కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ తో కలిసి, మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ ను ఓడించాలని కమ్యూనిస్టు మూల విధానాల నుంచి వైదొలగి మతోన్మాద విభజన పార్టీలు బలపడటానికి కారణం అవుతున్నాయి అని ఈ విధానం దేశంలో ఉన్న రాజకీయ భౌతిక పరిస్థితి ఏ మాత్రం గతితార్కిక భౌతికవాదం విధానం నకు పూర్తి వ్యతిరేకం అని యంసిపిఐయు దేశంలో వామపక్ష కమ్యూనిస్టు ప్రజా శక్తులను ఐక్యం చేయుటకు ఒకే పార్టీ గా రూపొందించుటకు ఏర్పడుటకు కృషి చేస్తున్న దని దానిలో భాగంగానే దేశం లో రివల్యూనరీ మార్క్సిస్టు పార్టీ ఆఫ్ ఇండియా( %=పూ× ) వీజూ× (ఖ%) ఐక్యం కావడానికి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (%జ జ జ%) ని ఏర్పాటు చేసుకొని ఆ %జ జ జ% సమావేశం లు జూలై 31, ఆగష్టు 1 వ తేదీన హైదరాబాద్ ఓంకార్ భవన్ లో జరుగుతున్నాయి అని ఈ సమావేశాలు దేశంలో మరిన్ని పార్టీల ను ఐక్యం చేయుటకు కృషి చేస్తాయని అన్నారు.
దేశ ప్రజలకు శత్రువు అయిన బిజెపి కి వ్యతిరేకంగా నికార్సైన ప్రత్యామ్నాయం నిర్మాణం చేసె కర్తవ్యం తో దేశం లో కమ్యూనిస్టు లు అందరూ ఏకం కావాలి అని ఈ సమావేశాలు నిర్ణయం చేసినట్లు ప్రకటించారు.
ఈ సమావేశం లో యంసిపిఐ(యు) పోలిట్బ్యూరో సభ్యుడు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, గాదగోని రవి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కాటం నాగభూషణం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, యం. శ్రీ కుమార్ కేరళ రాష్ట్ర కార్యదర్శి, మహేందర్ నేహా రాజస్తాన్ రాష్ట్ర కార్యదర్శి, మంగత్ రాం లాంగోవాల్ పంజాబ్ రాష్ట్ర కార్యదర్శి, పోలిట్బ్యూరో సభ్యులు అనుభవ్ దాస్ శాస్త్రీ, యస్. రాజాదాస్, కేంద్ర కమిటీ సభ్యులు వనం సుధాకర్, తూమాటి శివయ్య, కుంభం సుకన్య,వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, గోనె కుమారస్వామి, జయంతో బయ్యా గుప్తా, కృష్ణామ్మాల్, లీలాదేవి, అన్నీస్ లతో పాటు 30 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఈ సమావేశం లో పాల్గొంటున్నారు.

# గ్రామ సచివాలయం ని ప్రారంభించిన మంత్రి విడదల రజని

**శుభ తెలంగాణ పల్నాడు బ్యూరో జూలై 31:**యడ్లపాడు మండలం యడ్లపాడు గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజని వీరితోపాటు నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన: మంత్రివిడదల రజిని



**శుభ తెలంగాణ :**నాదెండ్ల మండలం గొరిజవోలు లో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజిని వీటితోపాటు విగ్రహ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై ఈటల రాజేంద్ర కు వినతి పత్రం

**అందిస్తున్న హాథీరాం నాయక్**



**శుభ తెలంగాణ :**బిజెపి నేత హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగ సంఘాల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించారు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు లలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కొత్త పిఆర్సి అమలు చేసి ఐ ఆర్ ప్రకటించే విధంగా మాట్లాడాలని ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయ ఉద్యోగులకు పి ఆర్ సి నుండి రాలేదని దానికి ఇంప్లిమెంట్ చేయాలని ఉపాధ్యాయ సంఘాల ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు జరిపి అసెంబ్లీలో మాట్లాడాలని బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు అశోక్ పృథ్వి వెంకట్ శోభన్ రవి రమేష్ లు తదితరులు పాల్గొన్నారు

# కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారా అయితే కొండపిండి ఆకు వాడండి



**శుభ తెలంగాణ :**కొండ పిండి ఆకు వల్ల ఉపయోగాలు.. కిడ్నీలో గాని మూత్ర నాళాల్లో గాని రాళ్లు (స్టోన్స్) ఏర్పడి కొంత మంది అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారు. కొంత మంది వేలాది రూపాయలు ఆసుపత్రులకు వెచ్చించి ఆపరేషన్లు చేయించుకుంటారు. మరికొంత మంది రాళ్లు ఏర్పడి వారు స్టోన్స్ కరిగిపోవడం కోసం మందులను వాడుతుంటారు. రాళ్ల సైజును బట్టి కొంతమందికి కరిగిపోవడం జరుగుతుంటుంది. మరికొంత మందికి ఆపరేషన్ తప్పనిసరి అవుతుంది. కాగా రాళ్లను కరిగించడానికి ఆయుర్వేదంలో మందును వినియోగిస్తున్నకారు. పూర్వీకుల నుండి చెట్ల మందులు ఆలస్యంగా నైనా ఎక్కువగా పనిచేస్తాయని వాడుతుంటారు. ఇందుకు నిదర్శనమే కిడ్నీలో ఏర్పడిన రాళ్లను కరిగించడం కోసం కొండపిండి ఆకును వినియోగిస్తున్నవారు. ఈ ఆకు పేరు ఎలా వచ్చిందోగాని పేరులోనే ఉంది కొండను పిండిచేసే చెట్టు. 5నుండి 8%ఎఎ%లోపు సైజు రాళ్లు కిడ్నీలో ఏర్పడినట్లు నిర్ధారణ కాగానే కొండపిండి ఆకు రసం త్రాగడం ప్రారంభించాలి. ఉదయం పూట పరిగడుపున కొంత కొండపిండి ఆకును తీసుకొని దంచుకొని లేదా మిక్సిలో టీ కప్పు రసం తయారు చేసుకొని అందులో టీ స్పూన్ జిలుకర్ర, నవ్వోతు (పటికబెల్లం) పొడిగా తయారు చేసుకొని కలుపుకొని 5 రోజుల పాటు సేవిస్తే 15 రోజుల వరకు రాళ్లు కరిగి పోవడం లేదా రాళ్లు పడిపోవడం జరుగుతుంది. అంతకన్న ఎక్కువ రోజులు త్రాగిన కలిగే నష్టమేమి ఉండదు. ఈ విషయాన్ని కొంత మంది విశ్వసించక పోవచ్చుగాని ముమ్మాటికి వాస్తవం. ఎటువంటి సైడ్ ఎఫెక్టులేని ఈరసంతో చాలా మందికి రాళ్లు పడిపోవడం, కరిగిపోవడం జరుగుతుంది. కాగా కొండ పిండి ఆకును కూరగా కూడా వండుకొని తింటే మంచిఫలితాలుంటాయని వినియోగించిన వారిని అడిగితే తెలుస్తుంది. అయితే కొండపిండి ఆకు ఎక్కడ దొరుకుతుందో అనే విషయాన్ని తెల్సుకుంటే రాళ్ల నొప్పితో బాధపడే వారి బాధలు పరిష్కారమైనట్లే.

# తెదేపాతోనే మహిళా అభ్యున్నతి: మాజీమంత్రి ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ :**తెదేపాతోనే మహిళా అభ్యున్నతి సాధ్యమని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. తెదేపా చేపట్టిన మహిళా మేనిఫెస్టో మహాశక్తి కార్యక్రమం చిలకలూరిపేట 26వ వార్డులో నిర్వహించారు. తెలుగు మహిళలతో కలిసి ప్రత్తిపాటి ఇంటింటికీ తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధికి రానున్న ఎన్నికల్లో తెదేపాను ఆశీర్వదించాలని కోరారు. మాయ మాటలతో గెలిచిన వైకాపా మహిళా సంక్షేమం గాలికి వదిలేసిందన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేశారని ప్రత్తిపాటి గుర్తుచేశారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పేదలు, సామాన్యులు కుదేలవుతున్నారని అన్నారు. సీఎం జగన్ కుడిచేత్తో వడ్డిస్తూ.. ఎడమచేత్తో విదిలిస్తూ పేదవాడి నడ్డి విరగ్గొట్టారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ సరకుల్లో కూడా వైకాపా కోత పెట్టిందని, ఇస్తున్న అరకొర సరకుల ధరలు పెంచేసి భారాన్ని రెట్టింపు చేశారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అమ్మకు వందనం, వంటి సంక్షేమ పథకాలను పొందాలంటే తెదేపాకు ఓట్లు వేయాలని స్థానికులను ప్రత్తిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మద్దిబోయిన శివ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ , నజీర్నిసా బేగం , 26వ వార్డు అధ్యక్షులు అహ్మద్ ఆలీ , వార్డ్ కార్యదర్శి కుంచాల శివప్రసాద్ , అన్నపురెడ్డి మీరా వలి , అన్నప్రెడ్డి నాగూర్ వలి , అన్నపురెడ్డి లక్ష్మి , కుంచాల రమేష్ , బండి దుర్గా ప్రసాద్ అన్నపురెడ్డి రమేష్ , బండి రాఘవ , కుంచాల హరి , కుంచాల వెంకటేష్ , అన్నపురెడ్డి వంశీకృష్ణ గారు, బాబు, రవి, వేముల కొండలు ,షేక్ వలి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తెళ్ళ సుబ్బారావు, నియోజవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎస్ ఎస్ సుభాని , చిలకలూరిపేట మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ , సయ్యద్ వహాబ్, నల్లబోతు సాంబశివరావు , రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి జరీన సుల్తాన , నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యక్షురాలు అమరా రమాదేవి , నియోజవర్గ కమిటీ ప్రధాన కార్యదర్శి పోపురి లక్ష్మి , పట్టణ మహిళా అధ్యక్షురాలు అనిత బాయ్ , చెన్నంశెట్టి పద్మ ,జంగా సుజాత, కంచర్ల కరుణ, రాయని హరిత , కూనల ప్రేమిల, నల్లబోతు వెంకాయమ్మ వీర కుమారి , రాయి పద్మ, కాసులమ్మ , వనజ , ఆయేషా , వివిధ హోదాలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లేచింది మహిళా లోకం

- రమ్మీ ఆడుతూ దొరికిన మహిళలు




**శుభ తెలంగాణ :**హైదరాబాద్ లో రమ్మీ ఆడుతున్న మహిళలను పోలీసులు అరెస్టు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈనెల 27న రాత్రి సమయంలో 13 మంది మహిళలు అపార్ట్మెంట్లో రమ్మీ ఆడటం చూసి పోలీసులు షాక్ అయ్యారు.
రూ.లక్షకు పైగా నగదు సీజ్ చేశారు.
వారి వయసు 50-70 ఏళ్ల మధ్య ఉంటుందని, కిట్టీ పార్టీ పేరుతో వచ్చారని అనుమానిస్తున్నారు.
తాము 2 నెలలుగా గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ మహిళలు ఒప్పుకున్నారు.

## దిల్ సే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...!



**శుభ తెలంగాణ :**బీపట్టణంలోని %హామీ% షాది ఖానా నందు దిల్ సే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని, ముస్లిం పెద్దలు,హుదా సొసైటీ అధ్యక్షులు అబ్బాస్ ఖాన్ ,సయ్యద్ బషీర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైద్యఆరోగ్య శాఖ పర్యవేక్షణలో మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమం



**శుభ తెలంగాణ :**కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమం ఆగస్టు నుంచి నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శోభారాణి తెలిపారు. ఆదివారం చిలకలూరిపేటలో మీడియాతో మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే ద్వారా వ్యాధి నిరోధక టీకాలు తీసుకోని గర్భిణీలు ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించాలన్నారు.

## మైలవరపు పూర్ణవతి పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణం, 21వ వార్డు నందు పేట విద్య సంఘం సెక్రటరీ మైలవరపు శివానంద్ కుమార్ తల్లి మైలవరపు పూర్ణావతి మృతిచెందగా వారి ఇంటి వద్దకు విచ్చేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు గట్టినేని రమేష్, 21వ వార్డు కౌన్సిలర్ కనమర్లపూడి లక్ష్మి తిరుముల,22వ వార్డు కౌన్సిలర్ కూనల ప్రమీల పలువురు నాయకులు నివాళులర్పించారు.

## రక్తదానం... సామాజిక బాధ్యత: మాజీమంత్రి ప్రత్తిపాటి





**శుభ తెలంగాణ :** ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. దిల్సే ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా చిలకలూరిపేట ఎస్ఎంఎస్ గార్డెన్స్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రక్తదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానంతో సమానమని అన్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని ప్రత్తిపాటి సూచించారు. దిల్సే ఫౌండేషన్ నిర్వాహకుల సేవా కార్యక్రమాలను ప్రత్తిపాటి అభినందించారు. ఎంతోమందికి రత్తదానం చేసి రక్త దాతలయ్యారని ప్రత్తిపాటి తెలిపారు. పేదలు, ఆపదలో అవసరం ఉన్నవారికి ఆపన్నహస్తం అందించి మానవత్వాన్ని చాటుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లోకేశ్బాబు యువగళం జైత్ర యాత్రగా సాగుతోంది: మాజీ మంత్రి ప్రత్తిపాటి...!

**అద్దంకిలో లోకేశ్బాబుతో కలిసి పాదయాత్రలో నడిచిన ప్రత్తిపాటి....!**



**శుభ తెలంగాణ :**యువనేత లోకేశ్బాబు యువగళం పాదయాత్ర... జైత్రయాత్రగా సాగుతోందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యాత్రలో లోకేశ్బాబుకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారని ప్రత్తిపాటి అన్నారు. బాపట్ల జిల్లా అద్దంకిలో జరిగిన యువగళం పాదయాత్రలో లోకేశ్బాబును ప్రత్తిపాటి కలిశారు. పాదయాత్రలో లోకేశ్బాబుతో కలిసి ప్రత్తిపాటి నడిచారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేశ్బాబు ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ భవిష్యత్తుకు భరోసా ఇస్తున్నారని అన్నారు.ఎండా, వాన లెక్కచేయకుండా.. కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటుకుంటూ యువగళం మహా పాదయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ప్రత్తిపాటి అన్నారు. లక్ష్యం దిశగా దూసుకుపోతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఐదు కోట్ల ప్రజల ఆశీస్సులతో జనగళమే యువగళమై సాగుతున్న ఈ యాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. జన ప్రభంజనంతో రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతున్న యువగళానికి ప్రజల నుంచి రోజురోజుకూ అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. జనసంద్రంగా సాగుతున్న యువగళం అధికార పార్టీ పెద్దలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుందని ప్రత్తిపాటి అన్నారు.

## డూ...డూ.. బసవన్నలు మన ప్రాంతీయ పార్టీలు: రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి



**శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ పార్టీలు డూడూ బసవన్నల వలే వ్యవహరిస్తూ స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోయాయని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎం రాధాకృష్ణ విమర్శించారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు ఇండియా కూటమి ప్రవేశ పెడుతున్న అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా భాజపా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం ద్వారా లౌకికవాద పార్టీలని చెప్పుకునే అర్హతను కోల్పోయాయని విమర్శించారు. నరేంద్ర మోడీ పరిపాలనలో మణిపూర్ మారణపూర్గా మార్చబడినందుకు నిరసనగా శాంతిభద్రతల పరిరక్షణలో భారతీయ జనతా పార్టీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ట్రబుల్ ఇంజన్ ప్రభుత్వాలుగా మారి శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైన నేపథ్యంలో పార్లమెంట్లో ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిందని అన్నారు. మణిపూర్ లో శాంతి స్థాపన, దేశం లో లౌకికవాద పరిరక్షణ విషయాల్లో నరేంద్రమోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ రెండు అంశాలు జాతీయస్థాయిలో ప్రాధాన్యత సంతరించుకొని ఉంటే మన రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు రెండు నరేంద్ర మోడీ ముందు డూడూ బసవన్నలై ఆలోచనా రహితంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.. క్రైస్తవులు మరియు లౌకిక వాదులు ఓట్లు వేయించుకొని అధికారం లోకి వచ్చిన రెండు ప్రాంతీయ పార్టీలలో ఒకటి నరేంద్రమోడీ ప్రభుత్వానికి ప్రత్యక్షం గా మద్దతు ప్రకటించగా ప్రతిపక్షంలో ఉన్న పార్టీ మౌనం వహించి అర్ధ అంగీకారం తెలిపిందని అన్నారు. అవిశ్వాస తీర్మానం విషయంలో ఇండియా కూటమికి వ్యతిరేకంగా భాజపా ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని ప్రకటించడం ద్వారా క్రైస్తవులు, లౌకిక వాదుల మనోభావాలను మన రాష్ట్రంలోని రెండు ప్రాంతీయ పార్టీలు దెబ్బతీసాయని విమర్శించారు. గతంలో రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలోనూ ఎన్. ఆర్. సి.

సి. ఏ. ఏ., ఎన్. పి. ఆర్, వంటి కీలక అంశాల విషయంలోనూ, నల్ల వ్యవసాయ చట్టాల విషయంలోను రెండు ప్రాంతీయ పార్టీలు భారతీయ జనతా పార్టీ నే అనుసరించాయని అన్నారు. రాష్ట్రములోని మూడు ప్రాంతీయ పార్టీలు బిజెపితో కలిసి దుష్ట చతుష్టయం గా ఏర్పడి లౌకిక వాదాన్ని నామరూపాలు లేకుండా చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు మూడు ప్రాంతీయ పార్టీలు లౌకిక వాద ముసుగులో మతోన్మాదాన్ని
బలపరుస్తున్నందున వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని దేశంలో శాంతి స్థాపన కోసం లౌకిక వాద పరిరక్షణ కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ఇండియా కూటమిని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

## గుంటూరు మిర్చి యార్డు నూతన చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**శుభ తెలంగాణ :**ఆసియాలోనే అతిపెద్ద మిర్చ్ యార్డ్ గా పేరు గాంచిన గుంటూరు మిర్చి యార్డు నూతన చైర్మన్ గా నిమ్మకాయల రాజనారాయణ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు, కృష్ణ - ఎన్టీఆర్ - గుంటూరు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ ని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రివర్యులు కారుమూరి నాగేశ్వరరావు , జలవనరుల శాఖ మంత్రివర్యులు అంబటి రాంబాబు , ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు , శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి , చంద్రగిరి యేసు రత్నం , లేళ్ళ అప్పిరెడ్డి , కల్పలత రెడ్డి , ఎమ్మెల్యే మద్దాలి గిరిధర రావు , మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డి , నూరి ఫాతిమా, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు పలు కార్యక్రమాలలో పాల్గొన్న: గౌ"నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు...!







**శుభ తెలంగాణ** :విజయవాడ పట్టణంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ నందు జరిగిన అక్కినేని, కోయా వారి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులని ఆశీర్వదించారు. అనంతరం అచ్చం పేట మండలం, పెదపాలెం గ్రామానికి చెందిన నెల్లూరి చంద్రబాబు బాబు గారు.. గుంటూరులోని రాధిక రాయుడు అస్పత్రిలో చెవికి సంబంధించిన సర్జరీ చేయించుకుని ఉండగా వారిని పరామర్శించారు. అనంతరం ఆసియాలోనే అతి పెద్దది అయిన గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ గా నిమ్మకాయల రాజనారాయణ రావు గారి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి కుమారుడు మృతి

**కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**
పెద్దవంగర మండలం : గంట్లకుంట గ్రామం రామోజీ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటోత్ దుడియా గారి మొదటి కుమారుడు బాలు నాయక్ 40 సంవత్సరంలు ఆకస్మిత్కంగా మరణించడం జరిగింది. భార్య నీలమ్మ ఒక కూతురు ప్రియాంకకు 19 సంవత్సరంలు ఉన్నాయి .తండ్రి ఆకస్మితంగా మరణించడం వలన కుటుంబం పెద్దదిక్కు కోల్పోయిందని కన్నీరు మున్నీరు అవుతున్నారు తండా వాసులంతా దుఃఖ సముద్రంలో మునిగిపోయారు మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ ఎండి ముక్తార్ పాషా %జుఀ ఎజ్ఙ% చెరుకు సత్యం పార్టీ నాయకులు, బండి బుచ్చి రాములు, ముత్తినేని సోమన్న, మద్దె నాగన్న తాటిపాముల సంపత్ కొండ్రాతి శ్రీనాథ్ గుర్రం హరిబాబు సోమన్న హరి ప్రసాద్ కన్న సతీష్ సోమేశ్వర్ సంతోష్ తదితరులు పాల్గొని వారి పార్తివదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శ

- ఆర్థిక సహాయం అందజేత అండగా ఉంటానని భరోసా..
- మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థానిక నాయకుడు డాక్టర్ మురళి నాయక్
- కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళి నాయక్
- బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేత





**శుభ తెలంగాణ :**
మహబూబాబాద్ నియోజకవర్గంనెల్లికుదురు మండలంఎర్రబెల్లిగూడెం గ్రామంలోపలు బాధితుల కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇస్తూ,ఆర్థిక సహాయం అందించిన మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థానిక నాయకులు డా"మురళి నాయక్, గ్రామానికి చెందిన గజ్జి యాకయ్య, ఇటీవల మృతి చెందగా వారి కుటుంబసభ్యులును పరామర్శించి ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చి ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన సొప్పరి అనిల్, ఇటీవల మృతిచెందగా వారి చిత్రపటానికి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబసబ్యులను పరామర్శించి,ఆర్థిక సాయం చేసి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మ రెడ్డి,కాచికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఇట్టే దేవందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లె యాకయ్య,మాజీ సర్పంచ్ బండారి మల్లయ్య,యూత్ మండల అధ్యక్షులు గోగుల అశోక్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు భాస్కర్,గ్రామ నాయకులు సొంటిరెడ్డి అశోక్ రెడ్డి,పనికర విజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి ఆర్థిక సహాయం అందించిన ఎంపీ కవితక్క

- బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



**శుభ తెలంగాణ :**నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన గీతకార్మికుడు కోటగిరి సతీష్,ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలపాలై ఇంటివద్ద ఉండగా మహబూబాబాద్ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవితక్క,5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఆదివారం కవితక్క పంపిన ఆర్థిక సహాయాన్ని గోపా జిల్లా గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్న గౌడ్,సూచనలమేరకు కవితక్క సైన్యం వ్యవస్థాపకులు ఎర్రబెల్లి గూడెం పిఎసిఎస్ డైరెక్టర్ కొయ్యేడి వెంకన్న గౌడ్,స్థానిక యువ నాయకులు నాళ్ళం అనిల్ గౌడ్,గండు శేఖర్ గౌడ్ తో కలసి బాధితుని కి అందజేశారు.సహాయం చేసిన ఎంపీకి బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కుటుంబ సమేతంగా తిరుమల దేవస్థానమును దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శుభ తెలంగాణ :**తిరుమల తిరుపతి దేవస్థానంలో కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సకుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

# పునరావాస కేంద్రాలను సందర్శించిన బట్టా విజయ్ గాంధీ.

- బాధితులు,రైతుల సమస్యలపై భరోసాగా నిలుస్తాం.



**అశ్వాపురం,జులై 30 శుభ తెలంగాణ** మండల పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలైన పాములపల్లి,బట్టీలగుంపు,కుమ్మరిగూడెం గ్రామాలప్రజలు వరదఉధృతి నేపథ్యంలో మిట్టగూడెం పాఠశాల ఆవరణలో పునరావాసం చేస్తుండగా ఆదివారం వారి వద్దకు వెళ్లి పరామర్శించి,అనంతరం వారికి తలెత్తిన పలుసమస్యలపై భరోసాగా ఉంటామని,తోడ్పాటుగా నిలుస్తామని తెలియజేస్తూ..వారికి తినడానికి పలురకాల పండ్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,సర్పంచ్ బట్టా సత్యనారయణ,బిసి సెల్ బి.వి.రమణ,ఎస్సి సెల్ నాయకులు నరసింహ రావు,సీనియర్ నాయకులు పి.నరసింహరావు,మనాది సైదులు,మాజీ సర్పంచ్ బోర్రా శ్రీను,యువజన నాయకులు జానపాటి వేణు,సతీష్,తాటి సత్యనారాయణ,బోర్రా సత్యనారయణ,తెల్లం నాగేష్,వంశీ యాదవ్,కోర్సా వెంకట్,ముర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు



**నర్సింహులపేట, శుభ తెలంగాణ** మండలంలో ఓ పత్రికలో పనిచేస్తున్న విలేకరిపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు అయినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆ దినపత్రిక విలేకరి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి మండలంలోని గోలు బొడ్క తండా గ్రామపంచాయతీ పరిధిలోని దన్ సింగ్ తండకు చెందిన బాదావత్ రమేష్, భూక్య నరేష్, బాదావత్ జగన్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యా శాఖ డైరెక్టర్ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలి

- **ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**



**శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, కెజిబివిలో,మోడల్ స్కూల్లలో డిఇవో అనుమతి లేకుండా విద్యార్థి సంఘాలను,మీడియాను లోపలికిరావడానికి అనుమతి లేదని విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని పట్ల మధు డిమాండ్ చేస్తూ..ప్రకటన విడుదల చేసారు..ఈ సందర్భంగా ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై అయి 48 రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు యూనిపామ్ లు ఇవ్వలేదు అన్నారు..అలగే ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో పుస్తకాలు అందక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు..రాష్ట్రంలో ఖాళిగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం కాలాయాపన చేస్తుందని అన్నారు..ఇన్ని సమస్యలు పాఠశాలలో ఉంటే ,ఆ సమస్యలు తెలుసుకోని ,పోరాడే వారి పై అంక్షాలు విదించడం సమంజసం కాదు అన్నారు..స్వాయాన సియం మనువడే ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితి దారుణంగా ఉంది అని చెప్పారని అన్నారు..కెజిబివి లను కళాశాలను అప్ గ్రేడ్ చేసిన భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు..ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మన బడి పథకం కింద ఎంపిక చేసిన ,ఆ నిధులు కాంట్రాక్టర్లకు అందాయి తప్ప,ఏ ఒక్క విద్యార్థికి మేలు చేసింది లేదని అన్నారు..తక్షణమే దేవా సేన ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ,లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని హెచ్చారించారు

# ఆర్థిక సహాయం అందజేత




**శుభ తెలంగాణ :**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్. 16వ డివిజన్ ధర్మారం గ్రామ వాస్తవ్యులు . దుబాకి పెద్ద మోష. ధర్మారం గ్రామ మాజీ. ఉప సర్పంచ్ రాజబోయిన ప్రవీణ్. యాదవ్ ఇటీవల పలు కారణాలవల్ల మరణించారు. ఆదివారం టీపీసీసీ సభ్యులు. పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి. ఇనగాల వెంకట్రాంరెడ్డి. బాధిత కుటుంబాల ను. పరామర్శించి మనోధైర్యం నింపారు. అనంతరం ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు.

# హరితహారంలో భాగంగా ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీకి..



**శుభ తెలంగాణ :**ఎత్తుగా పెరిగిన మొక్కలను అవెన్యూ ప్లాంటేషనుకు వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు తెలిపారు. బూర్గంపహడ్ మండలం ముసలిమడుగు గ్రామంలోని నర్సరీని ఆదివారం ఆయన పరిశీలించారు. హరితహారంలో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీకి సిద్ధం చేయాలని కార్యదర్శిని ఆదేశించారు.పంపిణీ మొక్కలు వివరాలను రిజిస్టరులో నమోదు చేయాలన్నారు.జామ,మునగ సీతాఫల,ఫెల్టోఫోరం,రైన్ ట్రీ మొక్కలను పరిశీలించారు.

## మాజీ ఎంపీటీసీ బొమ్మెర సుజాత పార్థివ దేహానికి నివాళు లర్పించిన డా"మురళి నాయక్..

- పార్థివ దేహానికి నివాళులర్పించిన మురళి నాయక్



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ నియోజకవర్గంనెల్లికుదురు మండలంఎర్రబెల్లిగూడెం గ్రామంమాజీ ఎంపీటీసీ బొమ్మెర సుజాత,అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి పులమాలవేసి నివాళులర్పించిన.. మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థానిక నాయకులు డా"మురళి నాయక్,అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో.. జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మ రెడ్డి,కాచికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఇట్టే దేవందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లె యాకయ్య,మాజీ సర్పంచ్ బండారి మల్లయ్య,యూత్ మండల అధ్యక్షులు గోగుల అశోక్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు భాస్కర్,గ్రామ నాయకులు సొంటిరెడ్డి అశోక్ రెడ్డి,పనికర విజేందర్,కర్ర వెంకటరెడ్డి,కర్ణాకర్,వెంకటేష్,హరికృష్ణ,గ్రామ నాయకుల పనికర ఉపేందర్,జిలకర కరుణాకర్,ఘటిగొర్ల సింహాద్రి,కాకర్ల వెంకటేష్,నరాల కోమరయ్య, తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని, ఇండ్లు కూలిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపిఐ ఎంఎల్ ప్రజాపందా సంయుక్త మండలాల కార్యదర్శి ఇరుగు అనిల్**

**అరుణోదయ సంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల వెంకన్న**

**రైతు సంఘం మండల నాయకులు ఆమంద వెంకన్న**

**బాధితురాలు కూలిపోయిన ఇంటిని పరిశీలించిన ఇరుగు అనిల్**

**వరి పొలం మడిలోని నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం**





**శుభ తెలంగాణ :** గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఇండ్లు కూలిన పేదలను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద నెల్లికుదురు, నరసింహలపేట,చిన్న గూడూరు సంయుక్త మండలాల కార్యదర్శి ఇరుగు అనిల్, అన్నారు. నేడు నెల్లికుదురు మండలంలోని ఆలేరు, చెట్ల ముప్పారం గ్రామాలలో భారీ వరదలతో ఇసుకమేట వేసి నష్టపోయిన వారి పొలాలను ఆలేరులో కూలిన ఇళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలంతా వరదల్లో కొట్టుకుపోతూ కోట్లాది రూపాయల నష్టాన్నిచ్చావి చూస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ కే పరిమితం అవ్వటం సిగ్గుచేటు అన్నారు. పంట దెబ్బతిన్న రైతుకు ఎకరానికి 30000 ఇండ్లు కూలిన ప్రజలకు 300000 ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు వారికి బ్యాంకులలో ఉన్న అప్పులు ప్రైవేట్ అప్పులు మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే బాధ్యత రైతులు ప్రజలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో.. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల వెంకన్న, రైతు సంఘం మండల నాయకులు ఆమంద వెంకన్న, తో పాటు రమేష్, శ్రీను, శ్రీకాంత్,వెంకన్న ఐలయ్య, తదితరులు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ లింగన్నకు విప్లవ జోహార్లు

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ




**శుభ తెలంగాణ ::**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్– ఈస్ట్రీజినల్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బయ్యారం మండలంలోని బాలాజీ పేటలో ఉదయం కామ్రేడ్ లింగన్న నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని కామ్రేడ్ తోకల వెంకన్న అధ్యక్షతన నాలుగో వర్ధంతి సభ నిర్వహించి విప్లవ నివాళు లర్పించడంజరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండలకార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ పూనేం లింగన్నను 2019 జూలై 31న రోల్లగడ్డ వద్ద ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ చేసింది. కామ్రేడ్ లింగన్న చిన్నతనం నుండే విప్లవద్యమాలకు ఆకర్షితుడై ప్రతిఘటన ఉద్యమ దళాలలో చేరి తాను నమ్మిన రాజకీయ సిద్ధాంత వెలుగులు బడుగు బలహీన వర్గాల. ఆదివాసీల హక్కుల కోసం అభ్యున్నతి కోసం అనునిత్యం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల గుండెల్లో వెలుగొంది నాడు. కామ్రేడ్ లింగన్న వర్గ పోరాటమ నే అగ్నిగుండంలో తనకు తాను నెగ్గ తేల్చుకుంటూ ఒక నిజమైన నికార్సైనకమ్యూనిస్టుగా తయారయ్యాడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారు రూపొందించిన ప్రతిఘటన పోరాట ల లో ముందు వరుసలో నిలిచాడు. కామ్రేడ్ లింగన్న ఏజెన్సీ ప్రాంతాల్లో వడ్డీ నాగుల దోపిడీ మొదలుకొని పటేల్. పట్వారి దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ దున్నే వాడికి భూమి కావాలనే నినాదంతో భూమిలేని పేద ప్రజలకు భూమిని సాధించి పెట్టాడు. కార్పొరేట్ సంస్థలకు ఖనిజ సంపదను భూములను కట్టబెట్టే విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తూ అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిన చరిత్ర కామ్రేడ్ లింగన్నది. తాను నమ్మిన రాజకీయ సిద్ధాంత వెలుగులు ఈ సమాజ మార్పు కోసం ఎనలేని కృషి చేసిన విప్లవ దీశాలి. ఆదర్శ కమ్యూనిస్టు అని కొనియాడారు. కామ్రేడ్ లింగన్న విప్లవోద్యమంలో సజీవంగా నిలుస్తాడని అన్నారు. కామ్రేడ్ లింగన్న ఆశయ సాధన కోసం ఆయన పోరాట వరసత్వాన్ని పునికి పుచ్చుకొని ముందుకు సాగాలని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిపోయిన రమేష్ కొత్త రామదాసు. ఎర్రమళ్ళవెంకన్న. నిమ్మరబోయిన సహదేవ్. ఏర్ని వెంకటేష్. ఎస్ లక్ష్మీనారాయణ. కొత్త సికేస్ కుసిని వెంకన్న. ఈడబోయిన వీరభద్రం. చిర్ర నరేష్. చిర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 15 సంవత్సరాలనుండి పాలకుర్తి నియోజక వర్గంలో గెలిచి విద్యా, వైద్య రంగాలను పట్టించుకోని ఒక్క పైసా ఖర్చు చేయని దయాకర్ రావు..,.

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహేష్ యాదవ్



**శుభ తెలంగాణ :** 30 ఏండ్లుగా నిస్వార్థంగా విద్యా, వైద్య ఇంకా అనేక రంగాల్లో సేవలను కొనసాగిస్తూ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఇప్పుడు రాజకీయాల్లో రావడం జీర్ణించుకోలేని దయాకర్ రావు తన రాజకీయ లబ్ధికోసం విద్యార్థులకు సహాయం చేస్తున్నట్లు మోసం చేస్తున్నారు.. ఈ మార్పు అంతా ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఎన్నికల్లో పోటీచేస్తే ఓడిపోతానన్న భయం వెంటాడి కపట సేవలను కనబరుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు అనే విషయాన్ని గ్రహించాలి.

## లయన్స్ క్లభ్ ఆఫ్ హైద్రాబాద్ హెూప్ ఆద్వర్యంలో లయన్ బాబురావు జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



**శుభ తెలంగాణ :** లయన్స్ ఇంటర్ నేషనల్ డైరక్టర్ లయన్ బాబురావు జన్మదినం పురస్కరించుకొని లయన్స్ క్లభ్ హైద్రాబాద్ హెూప్ ఆద్వర్యంలో లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద సూమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు . ఈ కార్యక్రమంలో క్లభ్ ఫౌండర్ ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ , క్లభ్ అద్యక్షుడు నూకల సందీప్ , ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, సభ్యులు శాంతి భూషణ్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, మారం ప్రసాద్, మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రజలకు ఏదైనా కష్టం వస్తే..! కాపాడాల్సిన రక్షక భటుడే ఆమె పాలిట శాపంగా మారాడు...!!



**ఎల్బీనగర్, జులై 30 శుభ తెలంగాణ :** ప్రజలకు ఏదైనా కష్టం వస్తే.. కాపాడాల్సిన రక్షక భటుడే ఆమె పాలిట శాపంగా మారాడు. సమస్య ఉందని వెళ్తే అతడే సమస్యగా మారి వేధింపులకు గురి చేశాడో పోలీసు. నీతో స్నేహం కావాలంటూ, నీ ఫొటోలు పంపించంటూ నానా ఇబ్బందులకు గురి చేశాడో ఉన్నతాధికారి. బాధితురాలు అనురాధ తెలిపిన వివరాల ప్రకారం.. తన భర్త ఉదయ్ కుమార్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్?గా పని చేస్తూ 2010లో చనిపోవడంతో అతని ఉద్యోగం తనకు వచ్చిందని, ప్రస్తుతం తాను అదే శాఖలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఈ క్రమంలోనే గతంలో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో మార్నింగ్ వాకింగ్ చేసే సమయంలో తనకు సీఐడీ డీఎస్పీ కిషన్సింగ్?తో పరిచయం ఏర్పడిందన్నారు. పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న కిషన్సింగ్ తనను లైంగికంగా వేధించడం మొదలుపెట్టారని ఆమె వివరించారు. అతని ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో మాట్లాడటం మానేశానని చెప్పారు. అయితే ఇటీవల ఓ కేసు విషయమై ఇటీవల ఆయనతో మాట్లాడానని.. అప్పటి నుంచి మళ్లీ తనకు వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ తనతో చనువుగా ఉండాలని, చీరలో ఉన్న ఫొటోలు పంపాలని మెసేజ్?లు పెడుతున్నాడంది. ఇది సరైన పద్ధతి కాదని చెప్పినా వినకపోవడంతో షీ–టీమ్ను ఆశ్రయించానని.. షీటీమ్ అధికారుల సూచన మేరకు చైతన్యపురి ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కల్యాణ లక్ష్మీ / షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 320 మంది లబ్ధిదారులకు

- **3,20,37,120 /- మూడు కోట్ల ఇరవై లక్షల ముప్పై ఏడు వేల నూట ఇరవై రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపేణా పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ**
- **వేదిక: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపం, చందానగర్**



**శుభ తెలంగాణ :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ,ప్రజాప్రతినిధులకు , కార్పొరేటర్లకు,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు, నాయకులకు ,కార్యకర్తలకు,వార్డ్ మెంబర్లకు,ఏరియా కమిటీ ప్రతినిధులకు,ఉద్యమకారులకు, పాత్రికేయ మిత్రులకు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు ,బీఆర్ఎస్ పార్టీ శ్రేయభిలాషులకు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తెలియచేయునది ఏమనగా...

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్,చందానగర్, భారతి నగర్ డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 320 మంది లబ్ధిదారులకు 3,20,37,120 /- మూడు కోట్ల ఇరవై లక్షల ముప్పై ఏడు వేల నూట ఇరవై రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపేణా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా కార్పొరేటర్ల సమక్షంలో రేపు అనగా 31.7.2023 సోమవారం రోజున మధ్యాహ్నం 2:00 %గ్రావీ% గంటలకు చందానగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపంలోపంపిణీ చేయడం జరుగుతుంది. కావున కార్పొరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు,ఏరియా కమిటీ ప్రతినిధులు,ఉద్యమకారులు, పాత్రికేయ మిత్రులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి.


మీ
ఆరెకపూడి గాంధీ
ప్రభుత్వ విప్ ,శాసన సభ్యులు,
శేరిలింగంపల్లి నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలి

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి...



**శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్ కాలనీ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంగం ప్రేమనాథ్, కాలనీ అధ్యక్షులు బాలాజీ, పార్టీ డివిజన్ నాయకులు ముత్యాలు ,రాజేందర్ రెడ్డి, పవన్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆఫీసర్స్ కాలనీలో ఎల్లమ్మ తల్లి బోనాల జాతర...



**శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్ కాలనీ నందు జరిగిన బోనాల వేడుకలకు ముఖ్యఅతిథిలుగా స్థానిక ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బారాస అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి నీట మునిగిన బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బండి రమేష్.



**శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ గురు గోవింద్ సింగ్ కాలనీ మరియు జయశంకర్ కాలనీలో గత పది రోజులుగా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల కాలనీలో వరద నీటిలో మునిగి ఇళ్లల్లోకి నీరు చేరడంతో నిత్యవసర సరుకులు తడిచి పోవడం ప్రత్యక్షంగా చూసిన బండి రమేష్ చలించి పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ గత పది రోజులుగా ఎడతెరిపిలేని వర్షం కారణంగా లోతట్టు కాలనీలన్నీ డ్రైనేజీ మరియు వర్షపు నీటితో పొంగి పొర్లాయి ఇళ్లల్లోకి నీరు చేరటం వల్ల సామాగ్రితో పాటు అన్ని తడిచిపోయాయి తక్షణమే స్పందించి అన్ని చర్యలు తీసుకొని బాధితులను ఆదుకోవడం జరిగింది ఇందులో భాగంగా జిహెచ్ఎంసి మున్సిపల్ సిబ్బంది మరియు వాలంటీర్స్ సేవలు అమోఘం ప్రాణ నష్టం లేకుండా కాపాడారు. కాలనీలో జరిగిన నష్టాన్ని ఎస్టిమేషన్ చేయించి తగిన చర్య తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమం సిల్వర్ మనీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బండి రమేష్ గారితో పాటు గంగారం సంగారెడ్డి, నర్సింగ్ రావు, మురళీధర్, దేవేందర్ రావు, సాయన్న, గురువు ముక్ సింగ్, సర్జన్ సింగ్, నాన్నక్ సింగ్, జస్విందర్ సింగ్ మరియు నార్ని సురేష్ తదితరులు పాల్గొన్నారు

## బోనాల ఉత్సవాలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్/వాస్తవ నేస్తం శుభ తెలంగాణ :** మండలం లోని ఆరేగూడెం గ్రామంలో దుర్గమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి. ఈ సందర్భంగా వారు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో వేదజల్లలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, పీసీసీ ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం,%ఆూజూ% డైరెక్టర్ కృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ గౌడ్, కృష్ణ, శ్రీపతి,మహేందర్, గ్రామ అధ్యక్షుడు శేఖర్,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకుల తో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి రహస్య సమావేశం

**శుభ తెలంగాణ :**ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు కల్వకుర్తి నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల తో కలిసి ఓ గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు %మీాజ% కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు .వెల్దండ. అమనగల్లు. తలకొండపల్లి. మాడ్గుల్ .కడ్తాల్ మండలాల 250 మంది ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి చిత్తరాంజన్ దాస్. నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ గారు.జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గారు.మరియు వివిధ గ్రామాల నుంచి సర్పంచ్ లు.ఎంపీటీసీలు.కౌన్సిలర్స్ ఉపసర్పంచ్ లు.మాజీ సర్పంచ్ లు తదితరులు హాజరయ్యారు ఇ రహస్య సమావేశం పై పలు రకాల చర్చలు వస్తున్నాయి ఎన్నికలు దగ్గర పడుతుండం తో నాయకులు ప్రచార%శీ% దాదాపు మొదలుపెట్టారు ముఖ్య నాయకుల సమావేశం లో ఎమ్మెల్సీ గారు తన వర్గీయలతో ఎమూ చర్చించారు అని కాల్వకుర్తి ఓటర్లు చర్చించు కుంటున్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com